

కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రిజ్వానా సుల్తానాకు మంజూరైన రూ.2లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు - హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి రమేష్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ఫతేనగర్ నివాసి జలంధర్‌కు రూ.60,000, అల్లాపూర్ డివిజన్‌కు చెందిన చెరుకూరు తేజేశ్వరరావుకు మంజూరైన రూ.60,000 చెక్కులను శుక్రవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో రమేశ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.



ఫతేనగర్ పార్థీవ్ వాడలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

పార్థీవ్ బస్తీలో జిమ్ సామగ్రి ఏర్పాటు

ఫతేనగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పార్థీవ్ వాడలో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శుక్రవారం పర్యటించారు. బస్తీ యువకుల అభ్యర్థన మేరకు బస్తీలో పర్యటించిన కార్పొరేటర్ యువకులు జిమ్ చేసుకునేందుకు వీలుగా స్థానికంగా ఉన్న కమ్యూనిటీ హాలులో రూ.18లక్షలతో వ్యాయామ సామగ్రి సమకూర్చేందుకు బస్తీ యువకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ యువకుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో జిమ్ పరికరాలను 10రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ పి. రాధాకృష్ణ, డివిజన్ నాయకులు కంచి భిక్షపతి, జయమ్మ, బాబు, బబ్లు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా దోచుకున్నవన్ని కక్కిస్తాం

- టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం



బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కేటీఆర్ అబద్ధపు మాటలకు లై డిటెక్టర్లు పేలిపోయేలా ఉన్నాయని టీపీసీసీ కూకట్‌పల్లి అధ్యక్షుడు సత్యం శ్రీరంగం విమర్శించారు. లై డిటెక్టర్‌కు సిద్ధమా అని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి కేటీఆర్ విసిరిన సవాలుపై ఆయన స్పందించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంధ్యారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈడి విచారణ నుంచి బయటకు వచ్చి కేటీఆర్ మీసాలు తిప్పుతున్నాడని, సీఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్‌కు సిద్ధమా అని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే సినిమాలోని కామెడీ సీన్లు గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు దోచుకున్నవన్ని కక్కిస్తామని, అన్ని కేసులు విచారిస్తే కేటీఆర్‌కు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.



వడ్డెపల్లి రాజేశ్వర్‌రావును కలిసిన బాలానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడు డా. కిరణ్‌తో బీజేపీ నాయకులు

వడ్డెపల్లిని కలిసిన కిరణ్

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బీజేపీ బాలానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా నియమితుడైన డా. కిరణ్ శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డెపల్లి కిరణ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. వడ్డెపల్లి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసిమెలసి పార్టీ కోసం పని చేయాలని, సభ్యులపై పెట్టుకున్న పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయవద్దని హితబోధ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శంకర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, డివిజన్ మాజీ అధ్యక్షుడు రమేష్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల సర్వే

బాలానగర్/ఓల్డుబోయిపపల్లి/ఫతేనగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బాలానగర్, ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్ డివిజన్లలో శుక్రవారం రెండవరోజు రేషన్ కార్డుల సర్వేను జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది నిర్వహించారు. డివిజన్ ఏఈ గుడిమల్ల ఆశ నేతృత్వంలో ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో సర్వే నిర్వహించారు. డివిజన్‌లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న 450 మంది వివరాలు సేకరించాల్సి ఉండగా శుక్రవారం 59 ఇళ్ల సర్వే పూర్తి చేసినట్లు ఏఈ తెలిపారు. ఫతేనగర్ డివిజన్‌లో డివిజన్ ఏఈ పి. రాధాకృష్ణ నేతృత్వంలో 9 ఇళ్లలో రేషన్ కార్డుల సర్వేను నిర్వహించారు. బాలానగర్‌లో జవాన్ నర్సింహ మరో ఇద్దరు సిబ్బందితో కలిసి సర్వే నిర్వహించారు.



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

జగద్గిరిగుట్ట వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

జీడిమెట్ల,జనవరి17(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ ఈవో జె.కృష్ణమాచార్యులు, ఆలయ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఐదు నెలలకు గాను రూ.2,68,658 వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.బుచ్చిరెడ్డి, వి.శ్రీనివాసచారి, కె.రవీందర్, ఆర్.వేణుగౌడ్, జె.సునీత, మలికార్జున్‌రెడ్డి, జె.రమేష్, ఆర్.రాము, ఆలయ సిబ్బంది, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా 54వ బ్రహ్మోత్సవాల సందర్భంగా లడ్డూ, ప్రసాదం, కొబ్బరికాయలు, లైటింగ్ ఏర్పాటు టెండర్లను ఈనెల 22న ఓపెన్ ఆక్షన్ ఉంటుందని ఈవో తెలిపారు.

కలగానే మిగిలేనా..?



భగత్‌సింగ్‌నగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న డీసీ మల్లారెడ్డి

- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా ఏర్పాటుకాని జగద్గిరిగుట్ట బస్సుడిపో
- హెచ్‌ఎంటీ స్థలం కబ్జాదారుల పాలవుతున్నా పట్టించుకోని ప్రభుత్వాలు

జీడిమెట్ల, జనవరి17 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట వాసుల పాత్ర కీలకమనే చెప్పాలి. ఇక్కడ నివసించే ప్రజలు రాష్ట్రంలోని నలుమూలల జిల్లాలకు చెందిన వారు ఎక్కువ శాతం ఉండటం విశేషం. దేశంలో ఏ ప్రాంతం నుంచి పొట్టచేతపట్టుకుని వచ్చినా, తక్కువ అద్దెలతో జీవించడానికి ఆదరించే ప్రాంతం జగద్గిరిగుట్ట. కమ్యూనిస్టు గడ్డగా పేరొందిన ఈ ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే జగద్గిరిగుట్ట హెచ్‌ఎంటీ ప్రాంతంలో ప్రత్యేక బస్సుడిపో ఏర్పాటు చేస్తామని అన్ని పార్టీల నాయకులు హామీలు ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటి పోయినా హామీలు మాత్రం అమలు కాలేదు. గంపెడాశతో బస్సుడిపో కోసం ఎదురుచూస్తున్న ఇక్కడి ప్రజల కల ఎప్పుడు నెరవేరుతుందోనని ఎదురుచూస్తున్నారు. మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఏ ఒక్కరు కూడా స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఖాళీ స్థలం ఉన్నా స్పందించని ప్రభుత్వాలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో ఉన్న హెచ్‌ఎంటీ స్థలం కబ్జాదారుల పాలవుతున్నా గత, ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. ఇప్పటికే చుట్టుపక్క ప్రాంతాల నుంచి కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులకు కొంత స్థలం కేటాయించగా, మరికొందరు ప్రైవేట్ వ్యక్తులు ఈ స్థలం తమదేనని బోర్డులు పెట్టుకున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ఇక్కడి ప్రజలు బస్సుల కోసం తిప్పలు పడాల్సి వస్తోంది.

ఇరుకు సందుల్లో బస్సులు తిరగక ఇబ్బంది

దశాబ్దాల క్రితం ఏర్పాటయిన జగద్గిరిగుట్టలోని లాస్ట్ బస్టాప్‌లో మొదట కొన్ని బస్సులు మాత్రమే వచ్చేవి. జనాభా విపరీతంగా పెరిగిపోవడంతో తెలంగాణా జిల్లాలకు ఇక్కడ నుంచే బస్సులను నడిపిస్తున్నారు. అంతేకాక రాత్రివేళల్లో బస్సులు ఇక్కడే నిలిపి ఉదయం వేళ ప్రయాణికులను గమ్యానికి చేరుస్తుంటారు. ఈ బస్సులు ఎక్కడ నిలపాలో తెలియక ఆర్టీసీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లాస్ట్ బస్టాప్‌లో సులభ్ కాంప్లెక్స్ ఉండటంతో బస్సులు కదలడానికి కూడా స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

మంత్రి పొన్నం హామీ ఇచ్చారు...



జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఎక్కువశాతం పేదలే నివసిస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే హెచ్‌ఎంటీలో స్థలం కేటాయించాలని ఫైల్ కదిలింది. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరచిన కొందరు నాయకులు బస్‌డిపోను తొక్కిపెట్టారు. ఈ ప్రభుత్వంలో డిపో కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. మొదటి ప్రాధాన్యం జగద్గిరిగుట్టకే ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిపో ఏర్పాటుచేస్తారనే ఆశిస్తున్నాం.

- ఉమామహేష్, కుత్బుల్లాపూర్ సీపీఐ కార్యదర్శి

ఆర్టీఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న డ్రైవర్లు తదితరులు.

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ఆర్టీఏ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హోలిస్టిక్ కొండాపూర్ బ్రాంచి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 110 మందికి సాధారణ పరీక్షలతో పాటు ఈసీజీ, హైపర్ టెన్షన్, డయాబెటిక్, కంటి పరీక్షలు చేయించుకున్నారని ఎంవీఐ శ్రీనుబాబు తెలిపారు. ఆటోలు, టిప్పర్ల డ్రైవర్లు, వివిధ పనుల నిమిత్తం ఆర్టీఏ కార్యాలయానికి వచ్చిన వారికి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించామన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ . రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని వైద్య శిబిరానికి వచ్చిన వారికి సూచించామన్నారు.

ఫ్లై ఓవర్ నుంచి దూకి ఆటో డ్రైవర్ ఆత్మహత్య



నరేశ్ ఫైల్

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): తాగిన మత్తులో ఆటో డ్రైవర్ బాలానగర్ ఫ్లైఓవర్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ తాండూర్ మండలం గునుగుర్తి గ్రామానికి చెందిన ముదావత్ దయానాయక్ కుమారుడు ముదావత్ నరేశ్(27) పెద్దల సమక్షంలో మౌనిక ఎలియాస్ సునితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె. కొద్ది రోజుల తర్వాత భార్య, కుమార్తెతో ఫతేనగర్ జింకల వాడకు వలస వచ్చి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇంటి నిర్మాణం నిమిత్తం తన భార్య తల్లి(అత్త) ముత్యాలు బాయికి తెలిసిన వారి వద్ద నుంచి రూ. 5లక్షలు అప్పుతెచ్చి ఇచ్చాడు. నెలలు గడిచినా అత్త డబ్బులు ఇవ్వకపోగా కుమార్తెతో కలిసి ఎదురు దాడికి దిగడంతో ఏంచేయాలో తోచక మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో అప్పు తీసుకున్న వారి నుంచి ఒత్తిడి పెరగడంతో గురువారం మద్యం సేవించి ఆటోతో వచ్చి బాలానగర్ ఫ్లైఓవర్ పై నుంచి పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బ్రిడ్జి పైనుంచి దూకిన నరేశ్‌ను గమనించిన స్థానికులు వెంటనే 108 సహాయంతో గాంధీ ఆస్పత్రికి తరలించి బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. నరేశ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తేల్చి చెప్పారు. మృతుడి తండ్రి ముదావత్ దయానాయక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): అనుమానా స్పద స్థితిలో ఓ వ్యక్తి ఐడీపీఎల్ జంగల్‌లో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఐడీపీఎల్ జంగిల్‌లో ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు సమాచారం అందడంతో బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి పద్మానగర్ ఫేజ్-2లో నివాసముండే గొల్లసాయిబాబ(30)గా ప్రాథమిక విచారణలో వివరాలు రాబట్టారు. బాలానగర్ సీఐ నర్సింహరాజు ఆదేశాలతో కేసు నమోదు చేసుకున్న అడ్మిన్ ఎస్‌ఐ రామ్‌నారాయణ్ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి, సాయిబాబ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు, ఏమైన వేధింపులు ఉన్నాయా లేక ఎవరైన హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని అంజనేయనగర్‌లో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను శుక్రవారం మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నాలుగు ట్రావెల్స్ బస్సులపై కేసులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీఏ ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ముంబై జాతీయ రహదారిపై ట్రావెల్స్ వాహనాలను తనిఖీ చేశారు. నాలుగు ట్రావెల్స్ బస్సులు పర్మిట్ లేకుండా తిరుగుతున్నాయని గుర్తించారు. అలాగే వాణిజ్య కార్యకలాపాలకు సంబంధించిన సామగ్రి తరలిస్తుండటంతో కేసులు బుక్ చేసినట్లు ఎంవీఐ తెలిపారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

ఫతేనగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి టీఎస్ ఆర్టీసీలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ఆర్టీసీ బస్సుల్లో ఎదుర్కుంటున్న సమస్యలను తెలుసుకునేందుకు శనివారం డయల్ యువర్ కేపీ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో డీఎం డి. హరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు 9959226151 నెంబరుకు నేరుగా ఫోన్‌చేసి సమస్యలు తెలియజేస్తూ సలహాలు ఇవ్వవచ్చునని డీఎం తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

అమ్మవారి స్వర్ణోత్సవ జాతర

షాపూర్‌నగర్ : గాజులరామారం చిత్తారమ్మ దేవి స్వర్ణోత్సవాల జాతర శుక్రవారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతరకు ఉదయం నుంచే భక్తులు ఆలయానికి క్యూకట్టారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన జాతర వేదపండితుల పుణ్యవచనాలతో, మంత్రోచ్చరణల మధ్య ప్రారంభమైంది. గణపతి హోమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. జాతరలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్. బాల్‌రాజ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కొలన్ నీలారెడ్డి

సమస్యల పరిష్కారంపై సమీక్ష

దుండిగల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని పలు డివిజన్‌ల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై మేయర్ కొలన్ నీలారెడ్డి కమిషనర్ సాబేర్ అలీతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

కార్పొరేషన్‌లోని పెండింగ్ దశలో ఉన్న పనులు, నూతన అభివృద్ధి పనులను ప్రారంభించడానికి అంచనా వ్యయం, వాటిని పూర్తి చేసేందుకు కార్పొరేటర్లు, అధికారుల సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ సత్యనారాయణ, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, వెంకటరామయ్య, శ్రీరాములు, ఇంద్ర జిత్‌రెడ్డి, సత్యవాణి, మాధవి, శ్రీనివాస్‌యాదవ్, సుజాత, లక్ష్మీకుమారి, అధికారులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై ఎస్‌ఓటీ దాడి

14 మందిపై పేకాటరాయుళ్ల అరెస్టు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : మూసాపేట్‌లోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న పేకాట శిబిరంపై ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేశారు. మూడు ముక్క లాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొని కూకట్‌పల్లి పోలీసులకు అప్పగించారు. నిందితుల నుంచి రూ.1,71,730 నగదు, 15 సెల్‌ఫోన్లు, ఐదు సెట్ల కార్డులు స్వాధీనం చేసు కున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఇంద్రసేన తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు

సీఎం వాలీబాల్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ కల్చరల్, వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ పోటీలు ఈనెల 24వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యగ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు పోటీల పోస్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, బి. సంజీవరావు, మేకల మైఖేల్, కొండల్‌రెడ్డి, తమ్మినేని ప్రవీణ్‌కుమార్, అరవింద్‌రెడ్డి, రేష్మ, నజీర్ భాయ్, కుమ్మ బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్‌చారి, గిరి నాయుడు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు అదృశ్యం



ఒల్లెపు సాయన్న

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సెక్యూరిటీ గార్డు అదృశ్యమైన ఘటన కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... నిర్మల్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ఒల్లెపు సాయన్న (19) ఈనెల 4న ఉద్యోగ నిమిత్తం కూకట్‌పల్లికి వచ్చాడు. కైత్లాపూర్ రోడ్డులోని మెరీనా స్కైస్ గేటెడ్ కమ్యూనిటీలో సెక్యూరిటీ గార్డుగా చేరాడు. రెండు రోజుల పాటు అక్కడ విధులు నిర్వహించిన సాయన్న మద్యం తాగి ఈనెల 7న సొంతూరు వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయాడు. ఇంటికి రాకపోవడం, పనిచేసిన చోట ఆరా తీసినా కన్పించలేదు. దీంతో తల్లిదండ్రులు శుక్రవారం కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై ఇంద్రసేన అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాణస్వీకార మహోత్సవానికి రావాలని కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను ఆహ్వానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నరేందర్ ముదిరాజ్ నియామకం

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఆకుల నరేందర్‌ముదిరాజ్ నియమితులయ్యారు. అధ్యక్ష పదవి కోసం పంజా రాంచందర్‌ముదిరాజ్, మురళీముదిరాజ్ పోటీపడగా సభ్యులంతా కలిసి ఆకుల నరేందర్ ముదిరాజ్‌ను అధ్యక్షుడిగా ఎంపిక చేసుకున్నారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలింగ్ రాముముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పి. రాజు, కోశాధికారిగా విజయేందర్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుట్టతులసీ, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమితులయ్యారు. కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయుటకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో సభ్యులంతా కలిసి శుక్రవారం బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగేంధర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేడు కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో ఎమ్మెల్యే పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో శనివారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించనున్నారు. స్థానికంగా ఉన్న స్థలాన్ని హౌసింగ్‌బోర్డు అధికారులు వేలంలో పెట్టడంతో అసోసియేషన్ సభ్యులు సదరు స్థలాన్ని వేలం అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. అక్కడ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే ట్రాఫిక్, కాలనీ రాకపోకలకు మూలమలుపులో తీవ్ర అంతరాయం కలుగుతుందని వారు ఇప్పటికే కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఉదయం 8.30 గంటలకు వస్తున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోటా రూ.11, వంకాయ రూ.28, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.47, క్యారెట్ రూ.40, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.50, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.33, క్యాప్సికం రూ.47, ఆలుగడ్డ రూ.25, కీర రూ.28, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.32, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.49, ముల్లంగి రూ.5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చి బఠాణీ రూ.45, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.200, అల్లం రూ.80. ఈ ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు వినతి పత్రం ఇస్తున్న ఓంకార్‌నగర్ వాసులు

ఓంకానగర్ సమస్యల పరిష్కారినికి కృషి

మియాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్‌లో సమస్యలు, చేపట్టాల్సిన పనులపై శుక్రవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓంకార్‌నగర్ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిమస్తా న్నారు. దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రత్నాకర్, భాషా, శివ, సురేష్‌కుమార్, జంగయ్య, ఖాదర్‌వల్లి, పెంటయ్య, కిషన్, జనార్దన్, సురేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

జగద్గిరిగుట్ట వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

జీడిమెట్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ ఈవో జె.కృష్ణ మాచార్యులు, ఆలయ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఐదు నెలలకు గాను రూ.2,68,658 వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.బుచ్చి రెడ్డి, వి.శ్రీనివాసచారి, కె.రవీందర్, ఆర్.వేణుగౌడ్, జె.సునీత, మలికార్జున్‌రెడ్డి, జె.రమేష్; ఆర్.రాము, దేవాలయ సిబ్బంది, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా 54వ బ్రహోత్సవాల సందర్భంగా లడ్డూ, ప్రసాదం, కొబ్బరికాయలు, లైటింగ్ ఏర్పాటు టెండర్లను ఈనెల 22న ఓపెన్ ఆక్షన్ ఉంటుందని ఈవో తెలిపారు.

చిత్తారమ్మ దేవి జాతర

ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

గాజులరామారం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మ దేవి జాతర సందర్భంగా ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎల్లమ్మబండ నుంచి షాపూర్‌నగర్ మెయిన్ రోడ్డు వైపు వచ్చే వాహనాలను, గాజులరామారం విలేజ్ నుంచి బాలాజీ లే-అవుట్, హెచ్‌ఏఎల్ కాలనీ కమాన్ నుంచి రోడా మేస్త్రీనగర్, షాపూర్ నగర్ నుంచి షాపూర్‌నగర్‌కు ట్రాఫిక్‌ను మళ్లిస్తామన్నారు. అలాగే షాపూర్‌నగర్ నుంచి వచ్చే వాహన దారులు గాజులరామారం టీ జంక్షన్ నుంచి ఎల్లమ్మబండ వైపు వెళ్లేందుకు ఆగ్రో స్వీట్ హౌజ్ చంద్రగిరి నగర్ నుంచి ద్వారకానగర్, మల్లారెడ్డినగర్, ఎల్లమ్మబండ వద్దకు మళ్లిస్తామన్నారు. ఈ రెండు రోజులు భారీ వాహనాలు వెళ్లేందుకు అనుమతించమన్నారు. మహాదేవపురం నుంచి గాజులరామారం గ్రామం రోడ్డు, దేవేందర్‌నగర్ నుంచి గాజుల రామారం రోడ్డు మళ్లి, గాజులరామారం టీ జంక్షన్ నుంచి మహాదేవపురం రోడ్డులను మూసి వేస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ, పోలీసులకు సహకరించాలని కోరారు.



అధ్వానంగా ప్రకృతి వనం

ప్రకృతి వనంలో నడకదారిని శుభ్రం చేయాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వనంలో చెత్తాచెదారం పేరుకపోయి నడవలేక పోతున్నామని, ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. కొంపల్లి మున్సిపల్‌లోని అశ్విని కాలనీలోని ప్రకృతి వనంలో నడుకదారిలో చెత్తాచెదారం పేరుకుపోయిందని, దీంతో నడవలేక పోతున్నామని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. నిత్యం శుభ్రంగా ఉంచాల్సిన ప్రకృతి వనం అపరి శుభ్రంగా ఉందని వాకర్స్ వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రకృతి వనంలోని నడకదారిని శుభ్రం చేయాలని వాకర్స్, స్థానికులు కోరుతున్నారు.



పేరుక పోయిన చెత్త, చెత్తలో పందులు

రహదారిలో ముక్కు మూసుకొని వెళ్లాస్సిందేనా?

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని మహానగర్ నుంచి ఫస్ట్ ఎవెన్యూ కాలనీ మీదుగా ఎంఎన్‌రెడ్డినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి కంపుకొడుతోంది. ఈ దారి పక్కనే ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలం యజమాని ప్రహరీ నిర్మించేందుకు పునాది తీసి, వదిలేశాడు. దాంట్లో చెత్త, మురుగు నీరు చేరి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు, స్థానికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పందులు రోడ్డుపై అటూ ఇటూ పరుగెడుతుండంతో వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు పునాదిలో పేరుకుపోయిన చెత్తను, పందులను తొలగించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మోహన్‌భగవత్‌ను అరెస్ట్ చేయాలి



జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జీడిమెట్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆర్‌ఎస్ఎస్ అధినేత మోహన్‌భగవత్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. సంక్రాంతి రోజు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యంపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హరినాథ్, దుర్గయ్య, పర్వీణ్; రాములు, సహదేవ రెడ్డి, వెంకటేష్, ఇమామ్, సోమన్న, సామెల్‌బాబు, అయోధ్య, యాదగిరి, ఆశప్ప, జంజులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రేషన్ కార్డుల సర్వే

సొంత ఊళ్లకు దరఖాస్తు దారులు వెళ్లడంతో ముందుకు సాగని సర్వే



కొండాపూర్, లింగంపల్లిలో సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

గచ్చిబౌలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రెండు రోజులుగా రేషన్ కార్డుల సర్వే జరుగుతుంది. దరఖాస్తు దారులు ఎక్కువ శాతం సంక్రాంతి పండగకు సొంత గ్రామాలకు వెళ్లడంతో ఇళ్లకు తాళాలు పడ్డాయి. సర్వే చేసేందుకు వెళ్లిన సిబ్బందికి నిరాశే మిగులుతుంది. ఈ నెల 16 నుంచి 20వ తేదీలోపు సర్వే పూర్తి చేసి జాబితాను రూపొందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. సర్కిల్ పరిధిలో పరిధిలో 1575 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. డివిజన్ల వారిగా అధికారులకు దరఖాస్తు ఫారాల వివరాలను అధికారులు అందించారు. ఆయా డివిజన్లలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్‌లకు సర్వే బాధ్యత అప్పగించారు. సర్వే సిబ్బంది దరఖాస్తు దారుల పూర్తి వివరాలు సేకరించాల్సి ఉంది. ఈ క్రమంలో అధికారులు, సిబ్బందికి సమన్వయంతో పనిచేస్తు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలి. ఇప్పటికే సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాల్లో దరఖాస్తుల సర్వే చేస్తున్నారు.

దరఖాస్తుదారులకు నిబంధనలు ఇలా ఉంటాయి

ఏడాదికి రూ. 2 లక్షల లోపు ఆదాయం ఉండాలి, జీహెచ్‌ఎంసీ పరిధిలో వంద గజాల లోపు స్థలం, ఇల్లు ఉన్నవారు అయి ఉండాలి. గ్రామాల్లో అయితే వ్యవసాయ భూమి 3.5 ఎకరాలు లోపు ఉండాలి, ప్రభుత్వ ఉద్యోగులు, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నవారు రేషన్‌కార్డులకు అనర్హులుగా పరిగణించాల్సి ఉంటుందని అధికారులు సర్వే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు దారుల ఇంటికి వెళ్లిన సిబ్బందికి సంక్రాంతి పండగకు సొంతవూర్లకు వెళ్లి ఇంకా తిరిగి రాలేదు. దీంతో సర్వే సిబ్బంది ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. వారంతా వచ్చిన తర్వాత సర్వేచేయాల్సి ఉంది. దరఖాస్తు దారులు వారి ఆధార్ కార్డు అడ్రస్ ఇక్కడ ఉన్న వారికి అవకాశాలు ఎక్కుగా ఉంటాయి. మూడు రోజులుగా సర్వే జరుగుతున్నప్పటికీ ముందుకు సాగడం లేదు. దరఖాస్తు దారులు తిరిగి వస్తే గాని సర్వే పూర్తికాదని సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు మాత్రం 20 తేదీలోగా సర్వే పూర్తిచేసి జాబితాను రూపొందించాలని, తర్వాత డివిజన్ల వారీగా సమావేశాలు పెట్టి జాబితా వివరాలను సమావేశంలో వెల్లడించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఆలోపు సర్వే పూర్తిచేయాలని ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నాయని సిబ్బంది విచారం వ్యక్తం చేస్తున్నారు. సర్వే ఒక అడుగు ముందుకేస్తే, రెండు అడుగులు వెనుకడుగు పడుతుందని, శని, ఆదివారం మాత్రమే సమయం ఉందని సిబ్బంది తెలిపారు.



అవకాశం వినియోగించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని సంకల్పంతో ఉంది. వచ్చిన అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలి. ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారంతా వివిధ అవసరాల కోసం స్వస్థలాలకు వెళ్లిన వారు తిరిగి రావాలి, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలి.

-ముకుందారెడ్డి, ఉప కమిషనర్

అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సర్వేలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీలో జరుగుతున్న సర్వేను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం వచ్చిన అధికారుల బృందానికి వాస్తవాలు చెబుతూ అన్ని వివరాలు అందించాలని, తప్పుడు సమాచారం ఇవ్వకూడదన్నారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన, నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందుతాయని, అన్ని రకాల చర్యలు తీసుకుని గ్రామ మున్సిపల్ స్థాయిలో సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జాబితాలను సిద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు ఏఎంసీ కె.శ్రీనివాస్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సీఓ ముస్తఫా, నాయకులు పాండుగౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్‌యాదవ్, రవీందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

రహదారి అనుకుంటే పొరపాటే

పార్కు స్థలంలో నుంచి రాకపోకలు...

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఇది రహదారి అనుకుంటే పొరపాటే.. జీహెచ్‌ఎంసీ అధికారులు పార్కు స్థలాలను కాపాడడంలో విఫలమవుతున్నారనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ వెనకాల ఉన్న కాలనీలోని పార్కు చుట్టూ ఉన్న ప్రహరీలను కూల్చి గోడలకు ఉన్న రాడ్‌లను తొలగించి, ఆరాడ్‌లను మాయం చేశారని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. పార్కు ప్రహరీ ఆనుకొని ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికంగా గుసగుసలు వినపడుతున్నాయి. కోట్లు విలువ చేసే పార్కు స్థలాన్ని అధికారులు కాపాడకుంటే నకిలీ పత్రాలను సృష్టించి, ఈ స్థలాన్ని విక్రయిస్తారని స్థానికులు అంటున్నారు. కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్నా, రెవెన్యూ అధికారులకు పట్టదు.. కాలనీల్లో పార్కుల కోసం వదిలిన స్థలాల చుట్టూ ప్రహరీలు నిర్మించి వదిలేసిన పార్కులను కాపాడడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు కన్నెత్తి చూడడం లేదని, వారి తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ పార్కు స్థలం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



పార్కు స్థలంలో రాకపోకలు

కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్‌కు జీతాలు పెంచాలి

● టీయుసీఐ నేతల డిమాండ్

రాంనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 485 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న 6 వేల మంది నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్‌కు బేసిక్ పే చెల్లించాలని, వేతనాలు పెంచాలని అన్ని రెసిడెన్షియల్ విద్యా సంస్థలతో సమానంగా జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (టీయూసీఐ అనుబంధం) అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్.పద్మ, పి.అరుణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి మెడికల్ ఇన్సూరెన్స్‌ను కల్పించాలని, డ్యూటీలో ఉండి చనిపోయిన కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ రూ.లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బందిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 12 గంటలు పనిచేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్న పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఎలాంటి ప్రయోజనాలు నెరవేర్చడం లేదన్నారు. తీవ్ర పనిభారంతో అనారోగ్యంతో ఉద్యోగ భద్రత లేకుండా నిత్యం సమస్యలతో కేజీబీవీ సిబ్బంది జీవితాలను వెళ్లదీస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రేణుక, మౌనిక, అరుణ, మధుర, భద్రమ, వినోద, రాజేశ్వరి, సైదమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.



పాటలు పాడుతూ అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడపాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాదుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ రవాణా శాఖల అధికారుల ఆదేశాలతో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జాతీయ రహదారి పక్కనే వాహనదారులకు కళాకారులచే పాటలు, మాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురక్షిత ప్రయాణానికి వాహనదారుడు హెల్మెంట్, కారు నడిపే టప్పుడు సీటు బెల్ట్‌ను ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయ వద్దని, పాటల రూపంలో వాహనదారులకు వినిపించారు.ప్రతీ వాహనదారుడు మోటారు వెహికల్ చట్టం నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో టిఎస్ ఎస్ కళా బృదం కో-ఆర్డినేటర్ అర్జున్‌రావు, కళాకారులు పి. బాబు. స్పందన, వై.భార్గవి, మేడ్చల్ ఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

దుండిగల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 15, 16 వార్డుల్లోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు, కార్పొరేషన్‌లోని కాలనీల్లో పనులు చేపట్టాలని కో-ఆప్షన్ మెంబర్ జ్యోతి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, మేయర్ కొలన్ నీలారెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాజీవ్‌గాంధీనగర్‌లోని వైకుంఠదామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

ఫుట్‌పాత్ వ్యాపారుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

రాయదుర్గం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గంలోని నాలెడ్జి సిటీలో ఫుట్‌పాత్ వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న గచ్చిబౌలికి చెందిన గంగారాం(42) అనే వ్యక్తిని రాయదుర్గం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కొంత కాలంగా గంగారాం కొంత మందితో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేసి తాము మీకు అండగా ఉంటామని చెప్పారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులు ఎవరు వచ్చినా మీ వ్యాపారాలు ఇక్కడ నుంచి తొలగించకుండా చూసుకుంటామని చెప్పారు. తమకు డబ్బులు ఇవ్వాలని లేకుంటే వ్యాపారాలు ఇక్కడ నుండి తీయించి వేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు రావడంతో రాయదుర్గం పోలీసులు గంగారాంను అరెస్ట్ చేశారు.



బోయినపల్లి గ్రంథాలయ నిర్మాణానికి 250 గజాల స్థలాన్ని తాడిబండ్ కంటోన్మెంట్ ప్రాంతంలో కేటాయించినందుకు కంటోన్మెంట్ సీఈఓను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మేడ్చల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్‌ప్రభ

- దుండిగల్, ఆంధ్రజ్యోతి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మదీనగూడ, కుషినగర్, ఎంఎనగర్, స్టాలిన్‌నగర్, ప్రశాంత్‌నగర్, విడియాకాలనీ, మియాపూర్ మెయిన్‌రోడ్, లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, సత్య కల్యాణ్ అపార్ట్‌మెంట్స్, ఎస్ఎంఆర్ మెట్రోపాలిస్, ఎస్ఆర్ ఎస్టేట్స్ అపార్ట్‌మెంట్స్, వడ్డెరబస్తీ, విజేత సూపర్‌మార్కెట్, టాకిటౌన్ మెయిన్‌రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాయదుర్గం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల కాలనీ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జర్నలిస్టుల కాలనీ, ఫైర్‌స్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. గౌలిదొడ్డి ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు గౌలిదొడ్డి గ్రామం, అపర్ణ, కేశవనగర్, జయభేరి ఫేజ్-4, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెక్రటేరియేట్‌కాలనీ, గణేష్‌పార్కు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.



గోల్ఫ్ జట్ల యజమానులు

నేటి నుంచి హైదరాబాద్ గోల్ఫ్ పోటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (హెచ్‌పీజీఎల్) పోటీలకు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. మొత్తం 12 జట్లు 120 మంది గోల్ఫర్లు ఇందులో తలపడనున్నారు. లీగ్ కమ్ నాకౌట్ ఫార్మాట్‌లో ఈ పోటీలు జరగనున్నాయని హెచ్‌పీజీఎల్ ప్రతినిధి గూడురు కృష్ణ తెలిపారు.



మంజీర పైపులైను పనులు పరిశీలిస్తున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

మంజీర పైపులైను, సీసీరోడ్డు పనులు పూర్తిచేయాలి

మియాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు చేపట్టిన మంజీర పైపులైన్ పనులు, సీసీరోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మంజీర రోడ్డులో జరుగుతున్న మంజీర పైపులైను, సీసీరోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీర పైపులైను పనుల్లో వేగం పెంచాలన్నారు. మంజీర రోడ్డులో జరుగుతున్న సీసీరోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. పనులు జరిగే సమయంలో స్థానికులు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు మార్గదర్శకంలో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, నాయకులు నల్ల సంజీవరెడ్డి, వీరేందర్‌గౌడ్, కృష్ణముదిరాజ్, కాలనీవాసులు నారాయణరావు, కృష్ణమూర్తి, ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

జగద్గిరిగుట్ట వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

జీడిమెట్ల,జనవరి17(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ ఈవో జె.కృష్ణమాచార్యులు, ఆలయ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఐదు నెలలకు గాను రూ.2,68,658 వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.బుచ్చిరెడ్డి, వి.శ్రీనివాసచారి, కె.రవీందర్, ఆర్.వేణుగౌడ్, జె.సునీత, మలికార్జున్‌రెడ్డి, జె.రమేష్; ఆర్.రాము, దేవాలయ సిబ్బంది, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా 54వ బ్రహోత్సవాల సందర్భంగా లడ్డూ, ప్రసాదం, కొబ్బరికాయలు, లైటింగ్ ఏర్పాటు టెండర్లను ఈనెల 22న ఓపెన్ ఆక్షన్ ఉంటుందని ఈవో తెలిపారు.

మోహన్‌భగవత్‌ను అరెస్ట్ చేయాలి



జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జీడిమెట్ల, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. సంక్రాంతి రోజు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యంపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు తరచూ రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారని, జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా అవమానపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, దుర్గయ్య, ప్రవీణ్; రాములు, సహదేవరెడ్డి, వెంకటేష్, ఇమామ్, సోమన్న, సామెల్‌బాబు, అయోధ్య, యాదగిరి, ఆశప్ప, జంజూలు పాల్గొన్నారు.

కలగానే మిగిలేనా..?



భగత్‌సింగ్‌నగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న డీసీ మల్లారెడ్డి

- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటినా ఏర్పాటుకాని జగద్గిరిగుట్ట బస్సుడిపో
- హెచ్ఎంటీ స్థలం కబ్జాదారుల పాలవుతున్నా పట్టించుకోని ప్రభుత్వాలు

జీడిమెట్ల, జనవరి17 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట వాసుల పాత్ర కీలకమనే చెప్పాలి. ఇక్కడ నివసించే ప్రజలు రాష్ట్రంలోని నలుమూలల జిల్లాలకు చెందిన వారు ఎక్కువ శాతం ఉండటం విశేషం. దేశంలో ఏ ప్రాంతం నుంచి పొట్టచేతపట్టుకుని వచ్చినా, తక్కువ అద్దెలతో జీవించడానికి ఆదరించే ప్రాంతం జగద్గిరిగుట్ట. కమ్యూనిస్టు గడ్డగా పేరొందిన ఈ ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే జగద్గిరిగుట్ట హెచ్ఎంటీ ప్రాంతంలో ప్రత్యేక బస్సుడిపో ఏర్పాటు చేస్తామని అన్ని పార్టీల నాయకులు హామీలు ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటి పోయినా హామీలు మాత్రం అమలు కాలేదు. గంపెడాశతో బస్సుడిపో కోసం ఎదురుచూస్తున్న ఇక్కడి ప్రజల కల ఎప్పుడు నెరవేరుతుందోనని ఎదురుచూస్తున్నారు. మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఏ ఒక్కరు కూడా స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఖాళీ స్థలం ఉన్నా స్పందించని ప్రభుత్వాలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో ఉన్న హెచ్ఎంటీ స్థలం కబ్జాదారుల పాలవుతున్నా గత, ప్రస్తుత ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. ఇప్పటికే చుట్టుపక్క ప్రాంతాల నుంచి కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులకు కొంత స్థలం కేటాయించగా, మరికొందరు ప్రైవేట్ వ్యక్తులు ఈ స్థలం తమదేనని బోర్డులు పెట్టుకున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ఇక్కడి ప్రజలు బస్సుల కోసం తిప్పలు పడాల్సి వస్తోంది.

ఇరుకు సందుల్లో బస్సులు తిరగక ఇబ్బంది

దశాబ్దాల క్రితం ఏర్పాటయిన జగద్గిరిగుట్టలోని లాస్ట్ బస్టాప్‌లో మొదట కొన్ని బస్సులు మాత్రమే వచ్చేవి. జనాభా విపరీతంగా పెరిగిపోవడంతో తెలంగాణా జిల్లాలకు ఇక్కడ నుంచే బస్సులను నడిపిస్తున్నారు. అంతేకాక రాత్రివేళల్లో బస్సులు ఇక్కడే నిలిపి ఉదయం వేళ ప్రయాణికులను గమ్యానికి చేరుస్తుంటారు. ఈ బస్సులు ఎక్కడ నిలపాలో తెలియక ఆర్టీసీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లాస్ట్ బస్టాప్‌లో సులభ్ కాంప్లెక్స్ ఉండటంతో బస్సులు కదలడానికి కూడా స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

మంత్రి పొన్నం హామీ ఇచ్చారు...



జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఎక్కువశాతం పేదలే నివసిస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే హెచ్ఎంటీలో స్థలం కేటాయించాలని ఫైల్ కదిలింది. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరచిన కొందరు నాయకులు బస్‌డిపోను తొక్కిపెట్టారు. ఈ ప్రభుత్వంలో డిపో కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. మొదటి ప్రాధాన్యం జగద్గిరిగుట్టకే ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిపో ఏర్పాటుచేస్తారనే ఆశిస్తున్నాం.

- ఉమామహేష్, కుత్బుల్లాపూర్ సీపీఐ కార్యదర్శి

సమస్యల పరిష్కారంపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కొలన్ నీలారెడ్డి

దుండిగల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని పలు డివిజన్‌ల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై మేయర్ కొలన్ నీలారెడ్డి కమిషనర్ సాబేర్ అలీతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్‌లోని పెండింగ్ దశలో ఉన్న పనులు, నూతన అభివృద్ధి పనులను ప్రారంభించడానికి అంచనా వ్యయం, వాటిని పూర్తి చేసేందుకు కార్పొరేటర్లు, అధికారుల సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, వెంకటరామయ్య, శ్రీరాములు, ఇంద్ర జిత్‌రెడ్డి, సత్యవాణి, మాధవి, శ్రీనివాస్ యాదవ్,సుజాత, లక్ష్మీకుమారి, అధికారులు పాల్గొన్నారు.



కమిషనర్, మేయర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కో-ఆప్షన్ మెంబర్ జ్యోతి

అభివృద్ధి పనులు చేపట్టాలి

దుండిగల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 15, 16 వార్డుల్లోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు, కార్పొరేషన్‌లోని కాలనీల్లో పనులు చేపట్టాలని కో-ఆప్షన్ మెంబర్ జ్యోతి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, మేయర్ కొలన్ నీలారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా హిల్‌కౌంటీ సర్కిల్ నుంచి సాయిబాబా గుడి వరకు సీసీరోడ్డు, కేకేఎం కాలనీ ఫేజ్-3, సత్యం హెర్లీలో ఓపెన్‌జిమ్, కేకేఎం కాలనీ ఫేజ్-5, పూజితా ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే నిధుల నుంచి కొంత మేర నిర్మించామని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాన్ని చేపట్టాలని, 10, 16 వార్డుల్లో నిర్మించిన మహిళా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, రాజీవ్‌గాంధీనగర్‌లోని వైకుంఠదామాన్ని అభివృద్ధి పరిచి సౌకర్యాలను కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

అమ్మవారి స్వర్ణోత్సవ జాతర ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో చిత్తారమ్మదేవి

షాపూర్‌నగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మదేవి స్వర్ణోత్సవాల జాతర శుక్రవారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ ఆధ్వార్యంలో ప్రారంభమైన జాతరకు ఉదయం నుంచే భక్తులు ఆలయానికి క్యూకట్టారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన జాతర వేదపండితుల పుణ్యవచనాలతో, మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభమైయింది. గణపతి హోమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. జాతరలో అల్లర్లు జరుగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఆదివారం అమ్మవారి ప్రధాన జాతర జరుగుతుండడంతో ముందస్తు జాగ్రత్త తీసుకొన్నట్టు తెలిపారు. జాతరలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్. బాల్‌రాజ్, డైరెక్టర్‌లు క్రిష్ణారెడ్డి, జి.నర్సింహ, ఎం.పెంటారెడ్డి, ఆర్.సత్తెయ్య ఆర్.నర్సింహ, సలహాదారులు పి.శంకర్‌రెడ్డి, డి.ఇంద్రసేనారెడ్డి, కూన శ్రీనివాస్‌గౌడ్, అముర ఇంద్రసేనా గుప్తా, భక్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

గాజులరామారం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మదేవి జాతర సందర్భంగా ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎల్లమ్మబండ నుంచి షాపూర్‌నగర్ మెయిన్ రోడ్డు వైపు వచ్చే వాహనాలను, గాజులరామారం విలేజ్ నుంచి బాలాజీ లే-అవుట్, హెచ్ఏఎల్ కాలనీ కమాన్ నుంచి రోడా మేస్త్రీనగర్, షాపూర్ నగర్ నుంచి షాపూర్‌నగర్‌కు ట్రాఫిక్‌ను మళ్లిస్తామన్నారు. అలాగే షాపూర్‌నగర్ నుంచి వచ్చే వాహన దారులు గాజులరామారం టీ జంక్షన్ నుంచి ఎల్లమ్మబండ వైపు వెళ్లేందుకు ఆగ్రో స్వీట్ హౌజ్ చంద్రగిరి నగర్ నుంచి ద్వారకానగర్, మల్లారెడ్డినగర్, ఎల్లమ్మబండ వద్దకు మళ్లిస్తామన్నారు. ఈ రెండు రోజులు భారీ వాహనాలు వెళ్లేందుకు అనుమతించమన్నారు. మహా దేవపురం నుంచి గాజులరామారం గ్రామం రోడ్డు, దేవేందర్‌నగర్ నుంచి గాజుల రామారం రోడ్డు మళ్లి, గాజులరామారం టీ జంక్షన్ నుంచి మహాదేవపురం రోడ్డులను మూసి వేస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ, పోలీసులకు సహకరించాలని కోరారు.



పాటలు పాడుతూ అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడపాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాదుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ రవాణా శాఖల అధికారుల ఆదేశాలతో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జాతీయ రహదారి పక్కనే వాహనదారులకు కళాకారులచే పాటలు, మాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురక్షిత ప్రయాణానికి వాహనదారుడు హెల్మెంట్, కారు నడిపే టప్పుడు సీటు బెల్ట్‌ను ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయ వద్దని, పాటల రూపంలో వాహనదారులకు వినిపించారు.ప్రతీ వాహనదారుడు మోటారు వెహికల్ చట్టం నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ కళా బృదం కో-ఆర్డినేటర్ అర్జున్‌రావు, కళాకారులు పి. బాబు. పి.స్పందన, వై.భార్గవి, మేడ్చల్ ఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్ సక్సెస్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్‌లో మినిమల్ ఇన్వేసివ్ సర్జరీలో 100 గుండె ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సమావేశం తర్వాత సర్జరీలు చేసుకున్న వారితో పాల్గొన్న కార్డియాలజిస్టు వైద్యులు, వైద్య సిబ్బంది

- షాపూర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

రహదారి అనుకుంటే పొరపాటే

పార్కు స్థలంలో నుంచి రాకపోకలు...

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఇది రహదారి అనుకుంటే పొరపాటే.. జీహెచ్ఎంసీ అధికారులు పార్కు స్థలాలను కాపాడడంలో విఫలమవుతున్నారనే విమర్శలు స్థానికంగా వెళ్లువెత్తుతున్నాయి. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ వెనకాల ఉన్న కాలనీలోని పార్కు చుట్టూ ఉన్న ప్రహరీలను కూల్చి గోడలకు ఉన్న రాడ్‌లను తొలగించి, ఆరాడ్‌లను మాయం చేశారని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. పార్కు ప్రహరీ ఆనుకొని ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికంగా గుసగుసలు వినపడుతున్నాయి. కోట్లు విలువ చేసే పార్కు స్థలాన్ని అధికారులు కాపాడకుంటే నకిలీ పత్రాలను సృష్టించి, ఈ స్థలాన్ని విక్రయిస్తారని స్థానికులు అంటున్నారు. కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్నా, రెవెన్యూ అధికారులకు పట్టదు.. కాలనీల్లో పార్కుల కోసం వదిలిన స్థలాల చుట్టూ ప్రహరీలు నిర్మించి వదిలేసిన పార్కులను కాపాడడంలో జీహెచ్ఎంసీ అధికారులు కన్నెత్తి చూడడం లేదని, వారి తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ పార్కు స్థలం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



పార్కు స్థలంలో రాకపోకలు



అధ్వానంగా ప్రకృతి వనం

ప్రకృతి వనంలో నడకదారిని శుభ్రం చేయాలి

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వనంలో చెత్తాచెదారం పేరుకపోయి నడవలేక పోతున్నామని, ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. కొంపల్లి మున్సిపల్‌లోని అశ్విని కాలనీలోని ప్రకృతి వనంలో నడుకదారిలో చెత్తాచెదారం పేరుకుపోయిందని, దీంతో నడవలేక పోతున్నామని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. నిత్యం శుభ్రంగా ఉంచాల్సిన ప్రకృతి వనం అపరి శుభ్రంగా ఉందని వాకర్స్ వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రకృతి వనంలోని నడకదారిని శుభ్రం చేయాలని వాకర్స్, స్థానికులు కోరుతున్నారు.

ఫ్లైఓవర్ పైనుంచి దూకి ఆటో డ్రైవర్ ఆత్మహత్య

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): తాగిన మత్తులో ఆటో డ్రైవర్ బాలానగర్ ఫ్లైఓవర్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహరాజు వివరాల ప్రకారం.. వికారాబాద్ తాండూర్ మండలం గునుగుర్తి గ్రామానికి చెందిన ముదావత్ దయానాయక్ కుమారుడు ముదావత్ నరేశ్(27) పెద్దల సమక్షంలో మౌనిక ఎలియాస్ సునితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె. కొద్ది రోజుల తర్వాత భార్య, కుమార్తెతో ఫతేనగర్ జింకల వాడకు వలస వచ్చి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇంటి నిర్మాణం నిమిత్తం తన భార్య తల్లి(అత్త) ముత్యాలు భాయికి తెలిసిన వారి వద్ద నుంచి రూ. 5లక్షలు అప్పుతెచ్చి ఇచ్చాడు. నెలలు గడిచినా అత్త డబ్బులు ఇవ్వకపోగా కుమార్తెతో కలిసి ఎదురు దాడికి దిగడంతో ఎంచేయాలో తోచక మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో అప్పు తీసుకున్న వారి నుంచి ఒత్తిడి పెరగడంతో గురువారం మద్యం సేవించి ఆటోతో వచ్చి బాలానగర్ ఫ్లైఓవర్ పై నుంచి పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బ్రిడ్జి పైనుంచి దూకిన నరేశ్‌ను గమనించిన స్థానికులు వెంటనే 108 సహాయంతో గాంధీ ఆస్పత్రికి తరలించి బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. నరేశ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తేల్చి చెప్పారు. మృతుడి తండ్రి ముదావత్ దయానాయక్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బీజేపీ ప్రగతీనగర్ అధ్యక్షుడిగా నరేంద్రచౌదరి

దుండిగల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రగతీనగర్ బీజేపీ అధ్యక్షుడిగా తొండపు నరేంద్రచౌదరిని నియమితులయ్యారు. పార్టీ 2వసారి పదవిని కట్టబెట్టి మరింత బాధ్యతను పెంచిందని నరేందర్ చౌదరి పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, స్థానిక సమస్యలపై పార్టీ నాయకులతో పోరాటం నిర్వహిస్తామన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి మున్సిపల్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ వెంకట్రాంనగర్ ఫీడర్, 11కేవీ సూరారం ఫీడర్ల మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4.30 వరకు, రాజీవ్‌గాంధీనగర్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. మెట్‌కానీగూడ 11కేవీ ఫీడర్ బైఫరిగేషన్, కేబుల్ డ్యామేజ్ వల్ల నూతన కేబుల్ వేయనున్నట్టు విద్యుత్ అధికారులు తెలిపారు.



పేరుక పోయిన చెత్త, చెత్తలో పందులు

రహదారిలో ముక్కు మూసుకొని వెళ్లాల్సిందేనా?

పేట్‌బషీరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని మహానగర్ నుంచి ఫస్ట్ ఎవెన్యూ కాలనీ మీదుగా ఎంఎన్‌రెడ్డినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి కంపుకొడుతోంది. ఈ దారి పక్కనే ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలం యజమాని ప్రహరీ నిర్మించేందుకు పునాది తీసి, వదిలేశాడు. దాంట్లో చెత్త, మురుగు నీరు చేరి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులు, స్థానికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పందులు రోడ్డుపై అటూ ఇటూ పరుగెడుతుండంతో వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు పునాదిలో పేరుకుపోయిన చెత్తను, పందులను తొలగించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.



బోయినపల్లి గ్రంథాలయ నిర్మాణానికి 250 గజాల స్థలాన్ని తాడిబండ్ కంటోమెంట్ ప్రాంతంలో కేటాయించినందుకు కంటోమెంట్ సీఈఓను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్‌ప్రభ

- దుండిగల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి)



ప్రమాణస్వీకార మహోత్సవానికి రావాలని కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను ఆహ్వానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నరేందర్

బాలానగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఆకుల నరేందర్‌ముదిరాజ్ నియమితులయ్యారు. అధ్యక్ష పదవి కోసం పంజా రాంచందర్‌ముదిరాజ్, మురళీముదిరాజ్ పోటీపడగా సభ్యులంతా కలిసి ఆకుల నరేందర్ ముదిరాజ్‌ను అధ్యక్షుడిగా ఎంపిక చేసుకున్నారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలింగ్ రాముముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పి. రాజు, కోశాధికారిగా విజయేందర్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుట్టతులసీ, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమితులయ్యారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేదర్‌రెడ్డి తదితరులు

సీఎం వాలీబాల్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ కల్చరల్, వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ పోటీలు ఈనెల 24వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు పోటీల పోస్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, బి. సంజీవరావు, మేకల మైఖేల్, కొండల్‌రెడ్డి, తమ్మినేని ప్రవీణ్‌కుమార్, అరవింద్‌రెడ్డి, రేష్మ, నజీర్ భాయ్, కుమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్‌చారి, గిరి నాయుడు పాల్గొన్నారు.